ANDHRA BHOOMI
SECUNDERABAD. ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Offices: Three Lines—72126

Regd. No. H/SD-6

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్	249 సెం. మీ. వరకు సెం. మీ.	16 4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.30
కంపెనీ డెంథర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాజువల్		33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సరకార్డి 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్



సంపుటి : 14 సంచిక 219 • సికిందరాబాద్ 17—5—1974 శుక్రవారం • 4 పేజీలు : 14 పైసలు

రైల్వే సమ్మెలో రాష్ట్రపతి జోక్యానికి తిరిగి ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

ప్రభుత్వ వైఖరిలో ఎటువంటి మార్పులేని పరిస్థితి

త్వరలోనే సమ్మెదారులంతా పనిలోచేరి పోగలరని ఎ. పి. శర్మ విశ్వాసం

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

ఈ వారంలో నేడు రెండవసారి ప్రతిపక్ష కార్మిక సంఘాల అగ్రనాయకులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకునిరైల్వే సమ్మెను మాన్పించడంలో తమ పలుకుబడిని ఉపయోగించాలని కోరారు.

సమ్మెకు పరిష్కారమార్గాన్ని కనిపెట్టే విషయంలో సరుగుటు వెతకని అవలంబించాలని ప్రధానికి రాష్ట్రపతి సలహా ఇచ్చారన్న వార్తపట్ల కార్యాచరణ సమితి నేడు హర్షం ప్రకటించింది

కర్పం ద్వారా రాజీకి సిద్ధంగా ఉన్నామని కార్మికులు కేసిన ప్రతిపాదనను నిరాకరించినట్లయితే సమ్మె విరవధికంగా సాగగలదని కార్యాచరణ సమితి నేడు హెచ్చరించినది.

శ్రీ శర్మ ఆశాభావం

నేడు న్యూఢిల్లీలో కలుసుకున్న వారిలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ అధ్యక్షుడు శ్రీ ఎ పి శర్మ, సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయి కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు ఎన్. ఎ డాంగే, ఎన్ కె. కృష్ణన్ ఉన్నారు

శ్రీ శర్మ, శ్రీ లిమాయి విడివిడిగా రాష్ట్రపతిని కలుసుకోగా డాంగే, కృష్ణన్‌లు కలిసి రాష్ట్రపతిని కలుసుకున్నారు.

శ్రీ ఎ. పి శర్మ తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అతి త్వరలోనే సమ్మె జరుగుతున్న రైల్వే సిబ్బంది పనిలోకి తిరిగివస్తారనే ఆశాభావం ప్రకటించారు

శ్రీ లిమాయి మాట్లాడుతూ రాష్ట్రపతితో 20 నిముషాలపాటు తాము ఇచ్చిన వ్యాసాలాన్ని వివరించడానికి నిశ్చయించారు

బొంబాయి నుండి నేటి ఉదయం మరికొందరు కార్మిక నాయకులు కూడా రైల్వే సమ్మెలో రాష్ట్రపతి జోక్యాన్ని కోరడానికి ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళారు వారిలో అఖిల భారత రేల్వే, నౌకా కార్మిక సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్ ఆర్. కులకర్ణి, పశ్చిమ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మజీద్ ఖాన్ తదితరులు కార్మిక నాయకుడు శ్రీ పట్టు దేశాయ్ ఉన్నారు శ్రీ యస్ ఆర్. కులకర్ణి శ్రీ మజీద్ ఖాన్ తదితరులు రాష్ట్రపతిని కలుసుకుని చర్చలు జరిపారు.

ప్రభుత్వ వైఖరి యథాతథం

సమ్మెపట ప్రభుత్వ వైఖరిలో మాత్రం ఎటువంటి మార్పు కనిపించలేదు సమ్మె త్వరలోనే నీరుగారిపోతుందని ప్రభుత్వం నమ్మకంగా ఉన్నది.

[illegible] యు సి, సి ఐ టి యు, హెచ్. యం ఎస్ హెచ్ ఎం పి. యు టి యు సి యు టి యు సి, (1) భారతీయ మజ్దూర్ సంఘ్ పతినిధులు నేడక్కడ సమావేశమై మే 21న తేదీగా దేశవ్యాప్త నిరోధక దినం జరపాలని, సమ్మె దారులపై ప్రభుత్వం గైకొంటున్న అణచివేత చర్యలకు వ్యతిరేకంగా పటాలి పాయాన్ని పరిశీలించాలని అనుబంధ సంఘాలకు ఆదేశించినట్లు.

సేవన్ మాస్టర్ అఖిల భారత సంఘ అధ్యక్షుడైన శ్రీ నానాసింగ్ రాయబ్ పాండే నేడు రైల్వే కార్మికులందరినీ సమ్మె విరమించవలసినదిగా కోరారు

రైళ్ళ రాకపోకలు మెరుగు

గడచిన 24 గంటలలో వివిధ రైల్వే మండలాలలో పదివేల మందికిపైగా పనిలో వచ్చి చేరారని రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సమ్మె తొమ్మిదవ రోజున అన్ని రైల్వే మండలాలలో పరిస్థితి మొత్తంమీద మరింత మెరుగైనదని ఆయన చెప్పారు.

అహమదాబాద్ ప్రాంతంలో 2500 మంది ఢిల్లీ డివిజన్‌లో 1500 మంది పనిలో చేరారు.

మొగల్‌సరాయ్‌లో మూడువంతుల ఏర్పడుతున్నది. ఆయార్డ్‌లో నిన్న 93 గుడ్స్ రైళ్ళను సిద్ధపరచి పంపారు.

తూర్పు మండలంలోని రాజిగంజ్, ధూంధామ్, కటిహార్ జోన్ గమనులుండి 8600 బాగన జోన్ రాజా అయింది

అగ్నేయరైల్వే ఉక్కు ప్యాకరీలోనూ జోన్, ఇనుప ఖనిజం, సున్నపురాయి

(మిగతా 2వ పేజీలో)

ప్రభుత్వ వైఖరిలో ఎటువంటి మార్పులేని పరిస్థితి

యని అధికార ప్రతినిధి తెలియజేసారు. రైళ్ళ ద్వారా ఆహార ధాన్యాలు జోన్ సరఫరా జరుగుతున్నదని, రాజమండ్రి నుండి ఢిల్లీకి మామిడిపండ్ల స్పెషల్ రైలును నడుపడానికి కూడా రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు

షోలాపూర్ డివిజన్‌లో 99 శాతం సిబ్బంది, హుబ్లి డివిజన్‌లో 98 శాతం సిబ్బంది డ్యూటీకి హాజరయినారు.

ఆగ్నేయ రైల్వేలోని విశాఖ డివిజన్‌లో సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది 38 శాతం ఉన్నది.

రాష్ట్రంలో గోధుమ వ్యాపార నియంత్రణ ఉత్తర్వు రద్దు

హైదరాబాద్, మే 16 (పి టి ఐ)

గోధుమ లోకు వ్యాపారాన్ని ప్రభుత్వపరంగా నిర్వహించాలనే పంక్తాన్ని భారత ప్రభుత్వం విరమించుకున్నదృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా 1973 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ గోధుమ వ్యాపార నియంత్రణ) ఉత్తర్వును రద్దుచేసినది.

ఇకమీదట గోధుమవ్యాపారం నియంత్రణ 1964 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ ఆహారధాన్యాల వర్తకం లెసెన్సింగ్ ఉత్తర్వు క్రింద జరగుతుంది. లోకు వ్యాపారస్థులకు వెయ్యి క్వింటాళ్ల వరకు, చిల్లర వర్తకుడు రెండువందల క్వింటాళ్లకు గోధుమను విక్రయించుకోవచ్చు.

విజయవాడ వద్ద నాలుగు ఫిష్ ప్లేట్లు తొలగింపు

హైదరాబాద్ మే 16 (పి టి ఐ)

విజయవాడ ఉదయం జాతీయ రహదారిపై ప్రయాణం మధ్య రాత్రి నాలుగు ఫిష్ ప్లేట్లు కొన్ని తొలగించి ఐదినట్టు నేటి ఉదయం కనుగొన్నారు.

పోలీసులు ఈ కేసుదర్యాప్తు ప్రారంభించారు. విజయవాడ సమీపంలోని కొలనుకొండవద్ద విన్న ఒక కిరోయిసిన్ గ్యాంగ్‌మన్‌పై 70 మంది దాడి చేసిన సంఘటనను పురస్కరించుకొని ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

దక్షిణ మధ్య రైల్వేలో నేటి నుండి మరి నాలుగు ప్యాసెంజర్ రైళ్లు

సిబ్బంది హాజరీ పరిస్థితి గమనార్హంగా మెరుగయినట్టు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 16

దక్షిణ మధ్యరైల్వేలో రైళ్ళ రాకపోకల పరిస్థితి మరింత మెరుగయినదని రేపటి నుండి నాలుగు ప్రయాణికుల రైళ్ళను రెండు వైపుల నుండి నడుపుతారని అధికార ప్రతినిధి నేడు తెలియజేసారు.

లాలాగూడా రైల్వే వర్క్‌షాప్‌లో ఈ రోజు పనికి హాజరయిన సిబ్బందిసంఖ్య మరికొంత పెరిగినది. దీనిలో పని చేసే 3900 సిబ్బందిలో ఈ ఉదయం ఏడు గంటల వరకు 16 వందలమందికి డ్యూటీకి హాజరయినారు. రెగ్యులియంలో నిన్న 84—5 సిబ్బంది డ్యూటీకి హాజరయినారు సికిందరాబాద్ డివిజన్‌లో 90.8 శాతం విజయవాడ డివిజన్‌లో 74—1 శాతం ఉద్యోగులు డ్యూటీలో చేరారు.

రైల్వే సమ్మె సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగిన అరెస్టుల సంఖ్య 828కు పెరిగింది నిన్న సికిందరాబాద్‌లో రోడ్డు రవాణా కార్పొరేషన్ సిబ్బంది సమ్మె సందర్భంగా ఇరవయి మందిని అరెస్టు చేసారు కాగా ఒక అస్సుపై రాళ్ళు రువ్వి దాని అద్దాలను పగులగొట్టారు

రేపటి నుండి హైదరాబాద్ పూరీ ప్యాసింజర్ విజయవాడ వరకు కాచిగూడా మచ్చిలీపట్నం, సికిందరాబాద్ కర్నూలు, సికిందరాబాద్ రాయచూర్ ప్యాసింజర్ ప్రయాణాన్ని రెండు వైపుల నుండి నడుపుతారు కలుపుకుంటే దక్షిణ మధ్యరైల్వేలో 178 ప్యాసింజర్ రైళ్ళు నడుస్తున్నట్లు లెక్క. నిన్న 889 గూడ్స్‌బండ్లు నడిచాయి.

హైదరాబాద్‌లోని విజయవాడ సమీపంలోని బాపట్లలోను పెట్రోలు డీజిల్ కిరసనాయిలు నిలవలు బాగా సంతగాఉన్నా

గెరిల్లా స్థావరాలపై ఇజ్రేల్ దాడులు

బీరుట్ మే 16 (ఎ.ఎస్ పి)

36 ఇజ్రేలీ ఫాంటమ్ యుద్ధవిమానాలు నేడు లెబనాన్‌లో పాలస్తీనా స్థావరాలపై బాంబులు కురిపించాయి. ఈ దాడులు 20 నిమిషాలపాటు సాగినవి. ఈ శిబిరాలలో 3 వేల మంది పాలస్తీనా శరణార్థులు ఉంటారు. అయితే ఈ దాడులలో జనసష్టం జరిగిన సమాచారమేమీ అందలేదు.

యు. పి. ఆరోగ్యశాఖ మంత్రి రాజీనామా

లక్నో, మే 16 (పి టి ఐ)

ఉత్తర ప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శాంతిగ్రామ్ జైస్వాల్ ఆరోగ్యకారణాలవల్ల రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ లేపు ఢిల్లీ వెళుతున్నారు. అక్కడ ఆయన అధిష్ఠానవర్గంతో సంప్రదిస్తారు.

నేషనల్ ఫెడరేషన్ కోర్కెల తక్షణ అమలుకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది నేషనల్ ఫెడరేషన్ డిమాండ్లను ఏ మాత్రం ఆలస్యం లేకుండా అమలు జరపాలని నేషనల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె హెచ్. కులకర్ణి నేడు ప్రభుత్వాన్ని కోరారు

పని గంటల విషయంలో మినహాయింపు నేషనల్ జర్నల్ అర్థాన్ని ప్రభుత్వం ఇదివరకే అంగీకరించినదని, ప్రాణికులలో పనిచేసే కార్మికులకు లేదనే దినసరి వేతనపు రేటుపై పడడానికి కూడా ప్రభుత్వం అంగీకరించినదని శ్రీ కులకర్ణి అన్నారు ఆహార ధాన్యాలు నిత్యావసర వస్తువుల సరఫరా సమస్యకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి పరిశీలించాలని ఆయన అన్నారు

ప్రయాణీకుల రవాణా ఇబ్బందులను వెంటనే పెట్టించి ప్రజల తిప్పలను తొలగించాలని కూడా ఆయన రైల్వే బోర్డును సూచించారు

'కేరళ మంత్రివర్గం రాజీనామాచేసే ప్రశ్న ఉత్పన్నం కాలేదు'

హోమ్‌మంత్రి కరుణాకరన్ ప్రకటన

మద్రాస్, మే 16 (పి టి ఐ)

కేరళలో సంక్షేమ మంత్రివర్గం రాజీనామా చేసే విషయం ఇప్పుడు ఉత్పన్నం కాదని కేరళ హోమ్ మంత్రి శ్రీ కె కరుణాకరన్ నేడిక్కడ విలేకరులతో అన్నారు

మనకేలీగ్‌లో తిరుగుబాటు వచ్చినికి చెందిన ఆరుగురు విధాన సభ సభ్యులు తాము పక్షపాత స్థానాలలో కూర్చొనదలచినట్టు విధాన సభ స్పీకరుకుగానీ, గవర్నరుకుగానీ ముఖ్యమంత్రికిగాని ఇంతవరకు తెలియచేయలేదని శ్రీ కరుణాకరన్ ఢిల్లీకి వెడుతూ ఇక్కడి విమానాశ్రయంలో ఆగినప్పుడు విలేకరులకు పై విధంగా చెప్పారు

రైల్వే సమ్మె వల్ల కేరళలో ఆహార పరిస్థితిపై ప్రభావం గురించి ప్రశ్నించగా, అది పెద సమస్యకాదని, ఆహార ధాన్యాల కార్పొరేషన్ ఆధ్వర్యాన రాష్ట్రంలోను, పొరుగు రాష్ట్రాలయిన తమిళనాడు, కర్నాటకలోనూ ధాన్యం నిల్వలు తగినంతగా ఉన్నాయని ఆయన చెప్పారు

వెల్లూరు ఆస్పత్రిలో కామరాజ్, నిజలింగప్ప ఆకస్మిక సమావేశం

వెలూరు, మే 16 (పి టి ఐ)

శ్రీ జయ ప్రకాశ్‌నారాయణ్ యోగక్షేమం విచారించడానికి నిన్న ఇక్కడి క్రిస్టియన్ మిషన్ ఆసుపత్రికి వచ్చిన పతిపక్షకూటం గెస్ నాయకుడు శ్రీ కామరాజ్ తమ పార్టీకి చెందిన మరో ముఖ్యుడైన శ్రీ నిజలింగప్పను కలుసుకోవడం తటస్థించింది.

శ్రీ కామరాజ్ వచ్చినట్టే శ్రీ నిజలింగప్ప కూడా శ్రీ జయ ప్రకాశ్‌ను చూడడానికి ఆసుపత్రికి వచ్చారు. వారిరువురు 20నిమిషాలసేపు మాటాడుకొన్నారు.

యుగోస్లావియాకు యావజ్జీవ అధ్యక్షుడుగా టిటో ఏకగ్రీవ ఎన్నిక

బెల్గ్రేడ్, మే 16 (యు పి ఐ)

యుగోస్లావియా కొత్త రాజ్యాంగ పార్లమెంట్ నేడిక్కడ సమావేశమైనప్పుడు టిటోను దేశానికి యావజ్జీవ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

81 సంవత్సరాల వయస్కుడైన టిటో ఈ సందర్భంలో కుప్పగా ఒక వక్తృత్వం చేసారు అభివృద్ధిపథంలో యుగోస్లావియా పటుతరంగా సాగిపోగలదని అన్నారు.

ఎటి పరిస్థితిలోను రాజీనామా ఇవ్వనని నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, మే 16 (పి టి ఐ)

ఎటి పరిస్థితులలోను రాజీనామా చేయడం కాని, తాత్కాలికంగా అధ్యక్ష పదవి నుండి వైదొలగడం కాని నిక్సన్ చేయబోరని నేడు పత్రికా ప్రకటన ఒక ఇంటర్వ్యూలో వెల్లడించినది.

తనను అభిశంసించడానికి జరిగిన ప్రయత్నాలను పూర్తిగా తిప్పికొట్టి ఎదుర్కొంటానని నిక్సన్ సంకల్పించారు

భారత,బంగ్లాదేశ్ మధ్య సరిహద్దు నిర్ధారణ ఒప్పందంపై సంతకాలు

ఫరక్కా బరాజ్ సమస్య పరిష్కార మార్గాలపై ఉభయదేశాల ప్రధానుల మధ్య అవగాహన

న్యూఢిల్లీ మే 16 (పి టి ఐ)

సరిహద్దు గుర్తింపు ఒప్పందంపై సంతకాలు చేయడం, ఫరక్కా బరాజ్ సమస్య పరిష్కారానికి గౌరవనీయమైన దర్యాప్తుపై ఒక అవగాహనకు రావడంద్వారా "ఒక తరం కాలంలో పరిష్కారానికి అందకుండా పోయిన" సమస్యల పరిష్కారానికి సంబంధించి భారత్, బంగ్లాదేశ్‌లు నేడు ప్రధానమైన నిర్ణయాలు ప్రకటించాయి.

"ఉభయదేశాల పరస్పర అవగాహనకు దృష్టాంతంగా చిక్కులను తొలగించుకోగలిగేటు"గా ఫరక్కా బరాజ్ సమస్యను ఒక అవగాహనతో పరిశీలించడం అవసరమని ఉభయదేశాల ప్రధానుల మధ్య తీవ్రంగా చర్చలు సాగిన అనంతరం అంగీకారం కుదిరింది

సంయుక్త ప్రకటనపై మరికొన్ని విషయాలు సంతకాలు ఉదయం 11 గంటలకు అనంతరం సాగాయి

సరిహద్దుల గుర్తింపుకు దిగిన ఇప్పుడు వివరాలను వెల్లడించలేదు అయితే బంగ్లాదేశ్‌లో 1208 పైగాశల భారత పరగణాలు, మనదేశంలో 708కి పైగా శల బంగ్లాదేశ్ పరగణాలు, ఇంతా గుర్తించవలసి ఉన్న 160 శలోపేటర్ల సరిహద్దులకు సంబంధించే ఆ ఒప్పందం కుదిరి ఉంటుందని భావిస్తున్నారు సముద్ర జలాలకు సంబంధించిన సరిహద్దుల విషయంకూడా ఆ ఒప్పందంలో ఉన్నట్లు సూచనలు వచ్చాయి

ఢాకా వెళ్ళేముందు ముజీబ్ చెప్పినట్టు ఈ ఒప్పందంవల్ల ఉభయదేశాల మధ్య, "స్నేహ సంబంధాలు అవగాహనపై పొందగలవు" "మాకు బాధా సంతోషమూ, సంతృప్తి కలిగాయి అనేక సమస్యలపై మాకు ఏకాభిప్రాయం కుదిరింది" అని సంయుక్త ప్రకటనపై సంతకాలు జరిగిన అనంతరం ఇందిరాగాంధీ సమక్షంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ముజీబ్ చెప్పారు

ఉభయదేశాల ప్రధానులూ సంయుక్త ప్రకటనపైన సరిహద్దు గుర్తింపు ఒప్పందపైన సంతకాలు జరిగిన తర్వాత రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీయుతులు స్వరణ్‌సింగ్, జగజీవన్ రామ్ వి కె తలవ్, పక్షుద్దీన్ కూడ ఉన్నారు. రాష్ట్రపతి భవనంలోని అశోకా హాల్‌లో మధ్యాహ్నం 1-42 గంటలకు ఆ సంతకాలు జరిగాయి.

నేడు ఉదయం 9 గంటలకే సంతకాలు జరగవలసి ఉన్నది అయితే, సరిహద్దు గుర్తింపు ఒప్పందానికి తుది మెరుగులు దిద్దుతూ ఉండడంవల్ల సంతకాలకు ఆలస్యమైనట్టు తెలిసివస్తున్నది దానివల్ల ముజీబ్ తిరుగు ప్రయాణంకూడా ఆలస్యమైనది

సంయుక్త ప్రకటనకు, సరిహద్దుల గుర్తింపు ఒప్పందానికి తుదిమెరుగులు దిద్దుతున్న సమయంలో, దీర్ఘ కార్మిక ఆర్థిక సహకారం బంగ్లాదేశ్‌కు రుణ సహాయం ఉభయదేశాల మధ్య రాజకీయ సంబంధాలు

(మిగతా 2వ పేజీలో)

ఢాకా ఆకాంక్షను చైనా అవగాహనచేసుకోవాలని ముజీబ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వానికై 7 కోటి 50 లక్షల బంగ్లాదేశ్ ప్రజల ఆకాంక్షను చైనా అవగాహన చేసుకోవాలని గౌరవనీయ ఆశాభావాన్ని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్‌రహమాన్ నేడు వ్యక్తం చేశారు

ఢాకాకు బయలుదేరే ముందు పత్రికా విలేకరులతో మాటాడుతూ ముజిబుర్ రహమాన్ బంగ్లాదేశ్ దరఖాస్తును ఇంతకు కితం చైనా వీటో చేసినదని ఇప్పుడు చైనా వైఖరిలో మార్పు సూచనలు ఉన్నాయో లేవో తాను ఊహించలేమని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల ఆకాంక్షను చైనా అవగాహన చేసుకోవాలని మాత్రమే తాము కోరుతున్నామన్నారు ఆయన.

ఘనంగా వీడ్కోలు

బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్ ఐదు రోజులపాటు మన దేశం సందర్శించిన అనంతరం నేడు ఢాకాకు బయలుదేరి వెళ్ళారు న్న సందర్భంగా ఆయనకు ఘనమైన వీడ్కోలు ఇచ్చారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర్గ సహచరులూ, పార్లమెంటు సభ్యులు ఢిల్లీ విమానాశ్రయంవరకు వచ్చి శ్రీ ముజిబుర్ రహమాన్‌కు వీడ్కోలు ఇచ్చారు.

భారత-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసిన వెంటనే శ్రీ ముజిబుర్ రహమాన్ రాష్ట్రపతి భవనం నుండి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో పాటు విమానాశ్రయానికి వెళ్ళారు

వీడ్కోలు సందర్భంగా మిలిటరీబ్యాండ్ ఉభయ దేశాల జాతీయ గీతాలు ఆలాపిస్తుండగా ఆయన సైనిక వందనం స్వీకరించారు.

బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో బంగ్లాదేశ్ శ్రీ ముజిబుర్ రహమాన్ విశ్రాంత కాలం కలిగిన అలసట్టం గంటల ఆలస్యంగా నేటి మధ్యాహ్నం 2.40 గంటలకు బంగ్లాదేశ్‌కు తిరుగు ప్రయాణమై వెళ్ళారు.

ప్రధానితో ఇంటర్వ్యూకు 9 మంది ప్రతిపక్ష నాయకుల ప్రయత్నం

సమ్మెకొనసాగడానికి బాధ్యత ప్రభుత్వానిదేనని కార్యాచరణ సమితి ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

రాష్ట్రపతి సలహాను పాటించి, సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బందితో చర్చలు జరిపి వారి కోర్కెలను పరిష్కరించాలని కార్యాచరణ సమితితోపాటు అనేక ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్మికసంఘాల నాయకులు కూడా ప్రభుత్వానికి నేడు విజ్ఞప్తి చేశారు

రైల్వేసిబ్బంది ఆందోళనను సమన్వయపరచడానికి ఏర్పాటైన జాతీయ సమన్వయ సంఘం సమావేశంలో పాల్గొన్న తర్వాత తొమ్మిదిమంది ప్రతిపక్ష నాయకులు ఒక ప్రకటనచేస్తూ సమ్మె పరిష్కారానికి తమ అభిప్రాయాన్ని ప్రధానికి తెలిపి ఆమెను ఒప్పించడానికి రేపు తమకు ఇంటర్వ్యూ ఇవ్వవలసినదిగా కోరారు.

విజ్ఞాపనపై సంతకాలు చేసినవారిలో ముగురు నాయకుల పేరు ఇవి. శ్రీ యస్ ఎన్ మిశ్రా పాతకాంగ్రెస్, శ్రీ జార్జ్ ఫెర్నాండెస్ (సి పి ఐ) శ్రీ సమరేంద్ర ముఖర్జి శ్రీ దీపక్ చౌదరి ఆర్ యస్ పి) శ్రీ మధుదండావతే శ్రీ సమర్ గుహ (యస్ పి) శ్రీ యల్ కె అద్వాని, జనసంఘ్ శ్రీ గీ (జనసంఘ) శ్రీ రవీంద్ర యస్ యస్ పి

కార్యాచరణ సమితి ఒక ప్రకటనలోనూ ఇక సమ్మె కొనసాగుతున్నందుకే దానికి బాధ్యత చేపడుతూ కార్మికుల జరపదానికి అంగీకరించనని ప్రభుత్వానిదే అవుతుందని పేర్కొన్నది

రాష్ట్రపతి సలహా ఇచ్చినట్టుగా చర్చలను పునః పారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సూచనలేమీ ఇంతవరకు కానరానందుకు కార్యాచరణసమితి విచారాన్ని ప్రకటించింది

నరుగుటకు రోజున సమావేశమైనదిగా ప్రధానికి రాష్ట్రపతి సలహాఇచ్చిన వార్త పట్ల సమితి హర్షం ప్రకటించింది

నిన్నటి చర్చల తర్వాత రైల్వే సమ్మె కొత్త మలుపాన్ని తీసుకున్నదని సమితి ప్రకటించినది చర్చలకు మేము సిద్ధంగా ఉన్నామని చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించనందు కారణాన సమ్మె కొనసాగించడం తప్ప మాకు మరో గత్యంతరం లేదని ప్రజలకు గుర్తిస్తారని ఆశిస్తున్నాము సెక్యూరిటీ, పారిశ్రామిక సెక్యూరిటీ, శిక్షణలో ఉన్న సిబ్బంది, రిటైరయిన పనివారిలో కొన్నింటిని నడపడానికి యత్నించింది పరిస్థితి కూడా అని కార్యాచరణసమితి ప్రకటించినది

నిరాహారదీక్షవల్ల ఫెర్నాండెజ్ 4 కిలోల బరువు తగ్గినట్టు వెల్లడి

న్యూఢిల్లీ మే 16 పి టి ఐ

తిహార్ జైలులో నిరసనగా నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్‌ను, రైల్వే సిబ్బంది బోనస్ జాతీయ సమన్వయ సంఘ సభ్యులు మరి ముగురిని వైద్యులు పరీక్షించారని ఒక్కొక్కరు నాలుగు కిలోల బరువు తగిపోయారని జాతీయ సమన్వయ సంఘ కార్యాచరణ సమితి నేడు ప్రకటించినది.

సమ్మెచేస్తున్న రైల్వే సిబ్బందిని వారి కుటుంబాలను ప్రభుత్వం హడలకొట్టుతున్నందుకు నిరసన సూచకంగా శ్రీ ఫెర్నాండెజ్, మరి ముగురు సభ్యులు సోమవారం నాటి నుండి నిరాహారదీక్ష జరుపుతున్నారని కార్యాచరణ సమితి నేడు జారీ చేసిన పత్రికా ప్రకటనలో చెప్పినది.

శ్రీ ఫెర్నాండెజ్ పశ్చాత్తుల నిరాహారదీక్ష ఆశయాన్ని కేంద్ర క్రేడ్ యూనియన్ నాయకులు ప్రశంసిస్తూ నిరాహార దీక్షను విరమించాలని వారికి విజ్ఞప్తి చేశారు.

పరులపై లడుపు, ఉత్పత్తి హెచ్చింపు తక్షణ సమస్య

ఆందోళనలకు ఆర్థిక చిక్కులే అసలు కారణమని ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 పి టి ఐ

దరంలను అదుపులో ఉంచడం, ఉత్పత్తిని పోత్సహించడం అన్నది అన్ని రంగంలో కొంతకు కొంత సుస్థితిని సాధించడానికి దేశం ఈరోజు ఎదుర్కొంటున్న తక్షణ సమస్య, అత్యంత ప్రధాన సమస్య అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు

దాన్నానికి ఆర్థిక చిక్కుల వల్లనే రాజకీయ ఉద్యమాలు ఆందోళనలు ప్రారంభమయాయి ఆందోళన సాగించాలనే భావన ఎప్పుడూ ఉంటారు. కాని పరిస్థితులు కష్టంగా లేనట్లయితే వారికి మద్దతు లభించదు అని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇదరు బంగ్లాదేశ్ అర్మీలిస్టులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు

ప్రైవేటు రంగంలోకానీ ప్రభుత్వ రంగంలోకాని పారిశ్రామిక సంస్థల నిర్వహణాదికారుల సామర్థ్యం పెరుగుతుందనడం ఉత్పత్తి హెచ్చింపు ఈరోజు తక్షణావసరమని, ప్రభుత్వ రంగం సంస్థల నిర్వహణను మెరుగు పరచడానికి సాయశక్తులా కృషి జరుగుతున్నదని అమె చెప్పారు

పరిశ్రమాభివృద్ధిమీద అలివృద్ధి కృషివలే తంగా ప్రయోజన ప్రాంతి, విశేషంగా దేశం ఆర్థించిన ప్రైవేటు పారిశ్రామిక సేత్తులు వందలకొద్దీ పదార్థాలపట్ల తమ వ్యతిరేకతను విడనాడడంలేదని కొన్ని ప్రశ్నలకు చెప్పిన సమాధానాలలో శ్రీమతి ఇందిరాగాంధీ వివరాలు ప్రకటించారు.

ప్రభుత్వ రంగంలోనే ప్రైవేటు పరిశ్రమలు నిర్వహణ దక్కాగా ఉదినేవాసనలు పూర్తిగా సజ్జనాలని ఉదాహరణకు ఇవ్వలేమలే ప్రత్యక్ష నిదర్శనమని అమె అన్నారు

ఉత్తర్తి పనరులను సమాజహితం చేయడమనే కృషికి సహ పయోజనపరులనుండి ముప్పు ఏర్పడకుండునని ఆనమానిస్తున్నారా అని అమెను ప్రశ్నించారు భారత దేశంలోనూ మరోచోటనూ అముప్పు ఎప్పుడూ ఉండనే ఉన్నది అయితే స్వప్రయోజనపరులు అశేమాటను నిలకు చిత అర్థంలో వాడుతున్నాము ఏ పరిస్థితినైనా ప్రయోజనాలను కాపాడుకోవడం కొన్ని సందర్భాలలో వారు సంపన్నులుకారే కాకపోవచ్చు ఇతరులు కూడా ఉంటారు. మార్పు లేదా పరిణామంవల్ల ఉన్నది కోల్పోయి తమకు ఏదో రూపంలో హాని కలగుతుందని భయపడుతుంటారు అని శ్రీమతి ఇందిరాగాంధీ వివరించారు

భారతదేశంలో పజాస్వామ్యం భవిష్యత్తు గురించి అడిగిన ప్రశ్నకు ప్రధాని సమాధానం చెబుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం బాగా పెరుగుతుందనే చెప్పవచ్చునని ఈ అంశంపై చాలామంది సందేహం వెలిబుచ్చిన మాట కూడా నిజమేనని అన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడానికి చర్యలు జరుగుతున్నాయనీ, అయితే అవి యత్నాలు ఫలిస్తాయని కాదు అనుకోవడంలేదని అమె చెప్పారు.

ఉపఖండంలో శాంతి, సుహృద్భావాల పెంపుదలకు నిర్దిష్ట చర్యలు

త్రైపాక్షిక ఒప్పందంవల్ల ఏర్పడ్డ సామరస్యాన్ని వృథాకానివ్వరాదని ఇందిర, ముజీబ్ల ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

ఇటీవలి త్రైపాక్షిక ఒప్పందం వలితంగా ఉపఖండంలో సుస్థిర శాంతిసామరస్యం మెరుగుగా ఉన్న అవకాశాలను దృఢతరం చెయ్యడానికి నిర్దిష్ట చర్యలు గైకొనాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుర్‌రహమాన్‌లు నేడు కోరారు

భారత, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల మధ్య ఇటీవల జరిగిన త్రైపాక్షిక సమావేశంలో ఒప్పందానికి దారితీసేవిధంగా మూడుదేశాల ప్రభుత్వాలు ప్రదర్శించిన పరస్పర అవగాహన, రాజీధోరణి, నిష్పాక్షం కొనసాగడానికి అనుమతించరాదని భారత — బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. సంయుక్త ప్రకటనపై శ్రీమతి ఇంది

ప్రమాణ ఆనంద నామ సంవత్సర దక్షిణాయణ వసంత ఋతువు మీన మాసం శుక్ల పక్ష తదియ తదుపరి ఏకాదశి పూర్వాభాద్ర ఉదయం గం. 8.50 నిముషాల వరకు తత్వాత పూర్వాభాద్ర వర్జ్యం సాయంత్రం గం. 6.50నిముషాల నుండి గం. 8.30 నిముషాల వరకు.

దినమంతయు సర్వ సాధారణముగా శుభము.

ఉదయం కొత్త వ్యాపారము ప్రారంభ మునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహ వసతియందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ ఇతర రంగములకూ శుభము.

వ్యాపార రంగం:- కొంచె బంగారము సాధారణ షేర్లు ధర హెచ్చును. కూనలు, నూనె గింజలు, ప్రత్తి, జనపనార యలా లాభముగా నుండును.

ఆంధ్ర భూమి

శుక్రవారం, 17 మే 1974

విపరీత సంఘీభావం

బుధవారం నాటి "బార్ బంద్" పాక్షికంగా మాత్రమే జరిగింది:- విపరమైందని ప్రభుత్వం సంతోషిస్తే, జయప్రదమైందని "బంద్" పియులు సంతోషించారు:- ఆశావాదులకు సదరం విండిన సీసా సగమైనా నిండిందని సంతోషం కలగజేస్తుంది:- బంద్ నిర్వాహకుల మనస్తత్వం కూడా అలాగే ఉంది:- బంద్ పిలుపునిని వరవశంతో అందులో పాల్గొన్న వారాలను కొంచెం పరిశీలించాలి:- జాతీయంచేసిన బ్యాంకుల సిబ్బంది, జీవితబీమా కార్పొరేషన్ సిబ్బంది, ప్రభుత్వరంగంలోని పారిశ్రామిక కార్మికులబృందాలూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులూ, సమధికోత్సాహంతో "బంద్"లో పాల్గొనిన సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది పట్ల తమ సంఘీభావాన్ని మాటుగా వ్యక్తం చేసారు:- అటే, చిన్న గమనిక:- ఈవర్గాల వారందరికి చీటికీ మాటికీ సమ్మె చేయడం చాలా సరదా:- వాళ్ల పని చేసేసమయం కంటె సమ్మె చేసే కాలమే ఎక్కువ:- వీళ్ల సమ్మెలపట్లనే సంఘీభావం ప్రదర్శిస్తారుగాని, దేశంపట్ల సంఘీభావాన్ని ప్రదర్శించినట్లు దాఖలా ఇంతవరకు ఒక్కటైనా కానరాదు:- రైల్వే కార్మికులకు అండగా నిలబి ప్రభుత్వాన్ని చూసి జబ్బలు చరచిన ఈ వర్గాల వారందరూ ప్రభుత్వ రంగానికి చెందడం గమనించవలసిన విషయం:- ఇవాళ దేశంలోని "తెల్లచొక్కా" ఉద్యోగులందరిలోనూ అత్యధిక వేతనాలు అనుభవిస్తున్నది జాతీయం చేసిన బ్యాంకుల సిబ్బంది జీవితబీమా కార్పొరేషన్ సిబ్బంది:- వాళ్ళ తరువాత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వస్తారు:- రైల్వే సిబ్బంది సరేసరి:- వీరందరూ కలసి ఉద్యోగుల వ్యవస్థలో అగ్రవర్ణాలు:- సంఘంలోని అనేకానేక వర్గాలకంటె అధిక సౌకర్యాలు అనుభవిస్తున్నారు:- లోక సంస్థలలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు గనుక చక్కగా సంఘటితమై, ఎప్పటికప్పుడు తమకు ఇంకా ఎక్కువ వేతనాలూ, సౌకర్యాలూ కావాలని సమ్మెలూ వగైరాలు చేసి జాతీయజీవితాన్ని స్థంభింపజేయగలరు:- ప్రభుత్వం రెక్కలు విరచి, కావలసినదంతా పిండుకోగలరు:- వాళ్ళకుకావలసిన మొదటిదీ, అఖరుదీ తమ స్వప్రయోజనం:- తమస్వీయోన్నతి:- తక్కిన దేశం గంగపాలైనా వాళ్ళకు వరవాలేదు:- ప్రైవేట్ రంగం స్వార్థంతోనూ అంతులేని తృష్ణతోనూ నిండిపోయిందంటే అది విషయాంతరం:- కాని, బాధ్యతాయుతమైన పబ్లిక్‌రంగం, ప్రభుత్వరంగం నిర్వహిస్తున్న ఉద్యోగులకు దేశంపట్ల విధిగాకొన్ని బాధ్యతలు ఉన్నాయి:- దేశ ప్రయోజనాలను కూలదోసి తమ స్వప్రయోజనాలను సాధించుకొనే హక్కు వారికి నైతికంగా లేదు:- బనాప్రతిసారీ దేశ ప్రయోజనాలకే ఎసరు పెడుతున్నారు:- మొదటినుండీ వాళ్ళనుగారాబం చేస్తున్న ప్రభుత్వంపరిస్థితి విషమించేదాకా వాళ్ళను తలకెక్కించుకొని ఇప్పుడు దించడం ఎలాగో తెలియక అవస్థపడుతున్నది:- గతంలోని పొరపాట్లకు ఇవాళ శిక్ష అనుభవిస్తున్నది:- క్షత్రియత్వం తోచక రకరకాల అసనాలు వేస్తున్నది:- రైల్వే సిబ్బందిపట్ల సంఘీభావ ప్రదర్శనకు తక్కిన పబ్లిక్‌రంగాల సిబ్బంది రకరకాల పోకడలు పోయారు:- ఢిల్లీలోని కేంద్ర సిబ్బంది బుధవారం నాడు సామూహికంగా ఉపవాసం ఉన్నారట:- వాళ్లకు ఒకరోజు ఉపవాసం అనేది ఒక వేడుక, ఒక సరదా, ఒకతమాషా అనుభవం:- సామూహికంగా అదొక విందు:- ద ప్రదర్శన:- దేశంలో కోట్లాది గోబిపాతరాయుళ్లు అనుదినమూ ఉపవాసాలు ఉంటున్నారు:- వాళ్లు చేసేది ఉపవాసాలుకావు - విధిలేక, పూటకు పట్టెడన్నందొరక్క పస్తులుంటున్నారు:- జరుగుబాటు ఉన్నవాళ్లకి, లేనివారికి తేడా అంతలో ఉంది:- ఎవరిని రంజింపజేయాలని, లేదా ఎవరిలో హృదయ పరివర్తన కలిగించాలని కేంద్ర ఉద్యోగులు ఉపవాసం ఉన్నట్టు? ఓం ప్రథమం వాళ్లలో హృదయ పరివర్తన వస్తే బాగుండును:- జాతీయం చేసిన తర్వాత బ్యాంకులు పనిచేసేతీరు నానాటికి తీసికట్టుగా తయారైంది:- ఉద్యోగులలో పనిపట్ల అనాసక్తి, ప్రవర్తనలో ధురుసుతనంపెరుగుతూ వస్తున్నాయి:- అహరహమూ అధిక వేతనాల కోసం అల్లరితప్ప, తమ విధి నిర్వహణలపట్ల అభిరుచి నశించింది:- చివరకు కొన్నిబ్యాంకులు నష్టాలను ఎదుర్కొంటున్నాయని కూడా వినికిడి:- ఆశ్చర్యం ఏముంది? జీవితబీమా కార్పొరేషన్ తీరుతెన్నులు గురించి తెలుసుకొంటే సిగ్గుచేటు:- ఆ మధ్య దేశవ్యాప్తంగా బీమా సిబ్బంది అరాచక ప్రవర్తనకు దిగేసరికి అధికారులు కఠిన చర్యలు తీసుకోవలసివచ్చింది:- అప్పట్లో కళ్లారా వీక్షించిన అలోచనా పరులందరూ జీవిత బీమాసంస్థ అనేది శకపోవడం కంటెఉండడమే దేశానికి ఎక్కువ హానికరంగా పరిణమించినట్లు తెలుసుకోగలిగారు:- కాంతారులు హింసించి, ప్రజాధనాన్ని స్వీయోన్నతికివినియోగించుకోవాలనే సిబ్బంది సంఘానికి బెడదగా పరిణమించారు:- ఇప్పుడు రైల్వే సిబ్బంది హల్లీసకం ప్రారంభించారు:- నాగరిక ప్రవర్తన, విధివిర్వహణపట్ల బాధ్యత సమస్తానికి అటవిడుపు నిచ్చి దేశశ్రేయస్సుకే ఎసరు పెడుతున్నారు:- వాళ్ల దుశ్చర్యలకు పక్కతాళంవేసే దుష్టశక్తులు దేశంలో కొల్లలుగా ఉన్నాయి:- పరిస్థితిని ఎలా అదుపులోనికి తీసుకురావాలో దిక్కుతోచని ప్రభుత్వం కాలుగాలిన పిల్లివలెగంతులేస్తున్నది:- దేనులు కాలాక ఆకులుపట్టుకుని ప్రయోజనమేమిటి? మొత్తంమీద సింహావలోకనంచేస్తే ప్రభుత్వ సంస్థలనఖండే వాటన్నింటిలోనూ మితిమీరిన తృష్ణా, సంమవ్యతిరేక ప్రవర్తనా పెచ్చుమీరుతున్నాయి:- కార్మికలోకంలో ఎగువమెట్లమీద ఉన్న "తెల్లచొక్కా"ల వారూ, తదితర కార్మికులూ వాళ్లే సకల సౌకర్యాలూ అత్యధిక వేతనాలూ అనుభవిస్తున్నారు:- నిజంగా పేదరికంలో మగ్గుతున్న ఇతర వర్గాలవారు రోజురోజుకూ ఇంకా దరిద్రులవుతున్నారు:- దీన్నే 'కాంగ్రెస్ మార్కు సోషలిజం' అనాలేమో! సత్యగ్రహ ఇరవై సంవత్సరాలక్రితం (1954) ఆవడి మహాసభల్లో కాంగ్రెస్ పార్టీవారు తమ ఆదర్శం సోషలిసు రాజ్యస్థాపన అని కచ్చితంగా తీర్మానించారు:- సవ్యమైన విధానం అనుసరించి నిజమైన సామాన్యుణ్ణి ఎటువంటి సంఘటితశక్తీ లేని నడమితరగతులవారిని ఆదుకోవడానికి బదులు ఒక వంక ఉన్నవారినే మరింత ఉన్నవారుగాచేస్తూ, బలహీనులైన కార్మికుల జబర్దస్తీకి లొంగిపోతూ దేశంలో ఒక విపరీత ఆర్థికస్థితి సృష్టించారు - ఇవాళ సంఘం నుండి అత్యధికమైన లాభాలనూ, ప్రయోజనాలనూ గుంజుతున్న దెవరూ ధనబలం ఉన్న వర్గాలవారూ, అక్రమమార్గాలకుబేరులవుతున్నవారూ, సంఘటితబలాన్ని ప్రదర్శిస్తున్న కార్మిక వర్గాలవారూ:- వాళ్లందరిలోనూ అంతులేని తృష్ణా, అవధిలేని స్వార్థం ప్రబలుతున్నది:- క్రమంగా దేశాన్నే విస్మరించి, మానవత్వాన్నే కోల్పోతున్నారు:- రాయపూర్‌లో రైల్వే సమ్మెదారులు సాటి ఉద్యోగుల ఇళ్లను తగులబెట్టడానికి ప్రయత్నించారంటే, సమ్మెదారుల భార్యలు సాటి ఉద్యోగుల భార్యలను చావమోదడానికి సిద్ధపడ్డారంటే రాక్షసత్వం ఎంతవరకు వచ్చిందో స్పష్టంగా తెలుస్తున్నది:- జాతిలో క్రియాశీలత కీ, సృజనాత్మకత కీ మానవత్వమూ, సాంఘిక చైతన్యమూ, బాధ్యతా సమసమూహరించి సంఘం ఎక్కడికక్కడ ముక్కలు ముక్కలుగా విడిపోతున్నది:-

చైనాతో స్నేహమే ఇండియా ఆకాంక్ష: ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 (పిటిఐ)

చైనాతో స్నేహ సంబంధాలను భారతదేశం కాంక్షిస్తున్నదని కాని, ప్రస్తుత పరిస్థితులలో అప్రమత్తంగా ఉండటానికి వీలు లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

బంగాదేశ్ ప్రతిజ్ఞా రక్షయిత్రులు వేసిన వివిధ ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇచ్చారు.

భారతదేశం మొదటినుండీ చైనాతో స్నేహసంబంధాలను ఆకాంక్షిస్తున్నదని. అసియాదేశాలన్నీ సంఘటితంగా వ్యవహరించవలసిన కాలం ఇది అని ఇప్పుడు కూడా మేము భావిస్తున్నామని భారత ప్రధాని అన్నారు.

ఏదేశమూ రాజ్య విస్తరణకాంక్షలో వ్యవహరించకపోతే అసియా దేశాలలో ఐకమత్యం పెరిగింది ఆ దేశాలు అభివృద్ధిమార్గమేకాక ప్రపంచ అభివృద్ధికి తోడ్పాటు కలిగించగలదని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

నెలరోజుల్లోగా భారతదేశంతో పాకిస్తాన్ రాయబారసంబంధాలను పునరుద్ధరించుకోవలసున్నదని పెకింగ్‌లో తులో రేసిన పత్రికలపై శ్రీమతి గాంధీ అలి పాయాన్ని తెలపవలసిన అవసరం భారతదేశానికి ఉన్నదా? అని అన్నారు.

ప్రయాణ కమ్యూనికేషన్స్ సంబంధాలు పునరుద్ధరణకై భారత పాకిస్తాన్ మధ్య జరగవున్న సంప్రదింపులను వసతిసూచి దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ముందుగా ఉభయదేశాల మధ్య సుహృద్భావం పెరగడానికి ప్రయాణ కమ్యూనికేషన్స్ సంబంధాల పునరుద్ధరణ అవసరమని ప్రధాని అన్నారు.

ఫలక్‌నుమా స్టేషన్ మాస్టర్ రాములు మృతి

హైదరాబాదు, మే 16

మూడు రోజుల కిందట గుండెపోటు కారణంగా పృహతప్పి రైలుపట్టాలపై పడిపోయిన ఫలక్‌నుమా స్టేషనుమాస్టర్ శ్రీ రాములు నిన్న రాత్రి అస్వస్థతతో మరణించారని అధికారవర్గాలు తెలియజేశాయి.

నగరంలో ఇళ్లపైపన్ను హెచ్చింపు హానికరం

ఐవార్సిలాల్‌గుప్త వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 16

రాష్ట్ర రాజ్య పరిశీలన మండలి రాజ్యాంగ కమిటి అధ్యక్షుడు శ్రీ ఐవార్సిలాల్ గుప్త నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారికి ఒకలేఖ పంపుతూ కార్పొరేషన్ నగరంలోని ఆస్తులపై పన్నులు హెచ్చించడంవల్ల ముప్పిపొలిటి పాంతంలో గృహనిర్మాణ కార్యక్రమాలు మందగిస్తాయని హెచ్చరించారు.

ఆస్తులపై పన్నులవిధింపులో కొత్తరేట్ల ప్రకారం సంవత్సరంలో దాదాపు నాలుగు నెలల అదే కార్పొరేషన్‌కు తెలియచేసినట్లయితే గృహనిర్మాణ కార్యక్రమాలు కుంటుపడుతాయని ఆయన అన్నారు.

గృహనిర్మాణంపై పెట్టుబడిలో కీలకం కూడా సాలుసరి లాభం ఉండడంలేదని పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితి నిల్లకూడా గృహనిర్మాణ కార్యక్రమాలు మందగించి పోయాయని, ఈ పరిస్థితిలో కార్పొరేషన్ ఆస్తిపన్నులు హెచ్చించినట్లయితే నగరంలో గృహనిర్మాణ కార్యక్రమాలు మరింత దెబ్బతింటాయని ఆయనఅన్నారు

ఒప్పందంపై సంతకాలు

(1వ పేజీ తరువాయి)

విషయంలో అంగీకారం కుదిరిన అంశాలపై ఉభయదేశాలూ సంతకాలు చేసాయి.

జనవరిలో సంబంధించిన విషయాలపై మంత్రుల స్థాయిలో సంయుక్త కమిషన్ ఏర్పాటు. సరిహద్దులలో అక్రమ వ్యాపారం నిరోధానికి త్వరలోనే ఇంకా చర్చలు కొనసాగించే నిమిత్తం మంత్రులస్థాయిలోనే ఉన్నతాధికార కమిటి ఏర్పాటు మొదలైనవి ఉభయదేశాలు గైకొన్న నిర్ణయాలలో ఉన్నాయి.

ఒక దేశంనుండి మరోదేశానికి ముడిపదార్థాలు, ఉత్పత్తుల సరఫరా చేసుకొనే పాలపదిక పై జరుగు పారిశ్రామిక పాకెట్టుల నిర్మాణానికి ఆర్థిక సహకారం ఇవ్వడంవల్ల అవకాశం కలుగుతున్నది

మేఘాలయలోని సుర్మపురాయి సహకారంతో సిమెంటు ఉత్పత్తికి బంగ్లాదేశ్‌లోని చటక్‌వద్ద ఫ్యాక్టరీ; ఇండియాకు యూరియా సరఫరా చేయడానికై బంగ్లాదేశ్‌లో ఎరువుల ఫ్యాక్టరీ; భారతదేశం నుండి సరఫరా అయే ఇనుప ఖనిజంతో బంగ్లాదేశ్‌లో స్టీల్ ఇనుము ఫ్యాక్టరీ ఏర్పాటు ఆ పాకెట్టులో ఉన్నాయి.

అంతకాలానుండి అవస్థలకు రైలుమార్గ నిర్మాణంపై ఉభయదేశాలూ కలసి సర్వే జరపడానికి సంబంధించిన ఒప్పందంకూడ కుదిరింది

భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థకై స్విస్ రాడార్ పరికరాల కొనుగోలు

జ్యూరిచ్ స్విట్జర్లాండ్ మే 13

అత్యంతాధునిక క్షిపణులకు అమర్చే రాడార్ పరికరాలను కాంటిక్ అనేస్విస్ సంస్థ నుండి భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ కొనుగోలు చేస్తున్నది ఈ పరికరాల విలువ 90 లక్షల స్విస్ ఫ్రాంక్ అని స్విస్ సంస్థ తెలుపుతున్నది.

రక్తపాత రహితమైన వ్యావసాయిక విప్లవం

ఆర్షశాఖ డైరెక్టర్ వేదవ్యాస్ వివరణ

హైదరాబాద్, మే 16

తెలంగాణాలో 1948 కి మధ్య రైతులు తిరుగుబాటు దృష్ట్యా వ్యావసాయిక విప్లవంలో మధ్యతరగతి రైతు పాత్ర అనే విషయంపై రాష్ట్ర ఆర్థ శాఖ ఆధ్వర్యంలో బిటన్‌లోని నసెక్ యూనివర్సిటి రిసెర్చి స్కాలర్ శ్రీ జారీ పావియర్ ప్రసంగించారు.

అర్థశాఖ డైరెక్టర్ శ్రీ ఇ వేదవ్యాస్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నగరంలోని రిసెర్చి స్కాలర్లు, యూనివర్సిటి ప్రొఫెసరు పలువురు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

భారతదేశంలో వ్యావసాయిక విప్లవంపై తాను చేస్తున్న పరిశోధన నను గురించి శ్రీ జారీ పావియర్ వివరిస్తూ రైతులను రకాలు. మధ్యతరగతివారు, చిన్నతరహా రైతులు అనే మూడు వర్గాలగా విభజించవచ్చునని అన్నారు. మొత్తంలో, హైదరాబాదులో రైతుల ఆందోళనలో గల పోలికలను ఆయన వివరించారు. ఇది విప్లవాలు మధ్యతరగతి, చిన్నతరహా రైతులే మూలకారకులని ఆయనఅన్నారు

శ్రీ జారీ పావియర్ బిటన్ నుండి స్కాలర్‌షిప్‌పై రెండేళ్లపాటు వ్యావసాయిక విప్లవంపై పరిశోధన జరపడానికై భారతదేశం వచ్చారు.

ఈ విషయంలో జాగీర్‌దార్లు దేశ్‌ముఖ్‌ల పాత్ర బిటన్‌లో తన పరిశోధనాంశాలతో ఆయన పోల్చి చెప్పారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ వేదవ్యాస్ మాటాడుతూ గిరిజనుల ఆందోళనకు ఆకరాలైన విశాఖపట్టణం, తూర్పు గోదావరి, ఖమ్మం జిల్లాలలో భూసంస్కరణంపై తాను ప్రభుత్వానికి అందజేసిన నివేదికలోని కొన్ని అంశాలు తెలియ జేశారు.

అల్లూరి సీతారామరాజు లేవదీసిన రంపపితూరీ ఉద్యమం ముఖ్యంగా గిరిజనులకు సంబంధించిన వ్యావసాయిక విప్లవమేనని ఆయన అన్నారు

శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలో నక్సలైట్ ఉద్యమానికి కూడా వ్యావసాయిక వెనుకబాటుతనమే కారణమని ఆయన వివరించారు.

అల్లూరి సీతారామరాజు లేవదీసిన ఉద్యమంలో 1922-23లో రెవెన్యూ అధికారి హూతర్ ఫోర్డ్ ఉద్యమంలో పాలొన్నవారిని మంది గిరిజనులను చంపివి వేశారనీ, ఎంతో రక్తపాతం జరిగినా అప్పుడు సాధించలేని దానిని ఇప్పుడు 1973 లో శ్రీ సరీన్ అధిపత్యంలో గిరిజనులకు లభింపజేసి పీలుస్తగిందని. తానుస్పెషల్ ఆఫీసర్‌గా ఉండగా ఒక సంవత్సరం వేల ఎకరాల భూమిని గిరిజనులకు పంచిపెట్టామని శ్రీ వేదవ్యాస్ చెప్పారు

రక్తపాత రహితమైన వ్యావసాయిక విప్లవం ఈనాడు సాధ్యమౌతున్నదని సోషలిజం గమ్యంగా మేధావులలో కన్పిస్తున్న విప్లవం దీన్ని సాధించగలుగుతున్నదని శ్రీ వేదవ్యాస్ అన్నారు

శ్రీ జారీ పావియర్ తాను ఉపన్యసించడానికి అవకాశం ఇచ్చిన శ్రీ వేదవ్యాస్‌కు కృతజ్ఞత తెలియజేసూ తన పరిశోధనకు హర్షధ్వానం ఇవ్వడంలో శ్రీ వేదవ్యాస్ చిత్రించిన విషయాలు తప్పక దృష్టిలో ఉంచుతుంటానని చెప్పారు.

అర్థశాఖ రిసెర్చి ఆఫీసర్ శ్రీ ఎమ్ ఎ కయూమ్ సభకు స్వాగతం చెప్పారు. శ్రీ శియాఉద్దీన్ అహమ్మద్ కందన సమర్పణ చేశారు.

రైల్వేరాకపోకల పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

తగుమాత్రంగా చేరవేయగలిగాయి.

కొన్ని ఆహారధాన్యాలు, పెట్రోలియం వస్తువులను తీసుకువెళ్లే కొన్ని ప్రత్యేక రైళ్ళనుకూడా నడిపారు

బిలాయ్ యార్డ్‌లో వని మామూలు పరిస్థితి నెలకొనివున్నది

ఉత్తర రైల్వేలోని తుగ్లక్ ఆబాదియార్డ్‌లో పరిస్థితి మెరుగైనది మధ్య రైల్వే నుండి 15 రైళ్ళను స్వీకరించినది. దీంతో ఆరు రైళ్ళు పెట్రోలియమ్ తీసుకొని వస్తున్నవి

అనిపిస్తోన్నదిఅందుబాటులో ఉన్నందున నేడు 14 దూర ప్రయాణపు రైళ్ళను రాజధాని ప్యాసింజర్ రైళ్ళను నడిపవారం బిగారు.

ఏటిలో ముఖ్యమైన రైళ్ళ పేరు ఇవి: ఢిల్లీ లక్నో ఎక్స్‌ప్రెస్, సౌత్ బీహార్ ఎక్స్‌ప్రెస్ వాల్వాడ్ బరోడా ప్యాసింజర్ ఉదయపూర్ అహమదాబాద్ ప్యాసింజర్. ఆగ్రాఫోర్ట్ - అహమదాబాద్ ఎక్స్‌ప్రెస్ జైపూర్ వరకే నడుస్తుంది.

హౌరా-ఆగ్రా ప్యాసింజర్ రేపటినుండి నడుస్తుంది

దేశంలోని పలుచోట్ల విధేయులైన కార్మికులను బెదరించిన సంఘటనల గురించి వార్తలు వచ్చాయి బాలాపోట్ల విధ్వంసక చర్యల గురించికూడా వార్తలందాయి

తోటాలో పర్క్‌షావేకు వెడుతున్న కార్మికులను 20 మంది మహిళా గుంపు అడుకొయించినది.

మధురైలో మధురైలాల్ కన్వీనర్ శ్రీ గాజరత్నమును నేడు అరెస్టు చేశారు. శ్రీ రాజరత్నంను నిన్నటే ఉద్యోగంలోనుండి తొలగించారు.

ఢిల్లీలో 100 మంది సమ్మెదారులకు చార్జిషీట్లు ఇచ్చారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో 30 మందికి చార్జిషీట్లు ఇచ్చారు.

తెలుగు పాఠ్యాంశాల సవరణావశ్యకత

ప్రొఫెసర్ల సభలో ఉపసంఘం నియామకం

హైదరాబాద్, మే 16

మాతృభాషగా తెలుగు బోధనలో గల సమస్యలపై భారతీయ విశ్వవిద్యాలయాలలోని తెలుగుశాఖల అధ్యక్షులు ప్రొఫెసర్ల తొలి సమావేశం వేడెక్కిన పరిశీలనతో ప్రస్తుత పాఠ్య ప్రణాళికలను సవరించి ఆధునికం చేయడం అవసరమని అభిప్రాయ పడినది.

నేటి పొరంతర సమావేశంలో విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ పొరంతోపన్యాసంచేసి ప్రాథమిక స్థాయిలో తెలుగు బోధన సమస్యలకు అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

తర్వాత జరిగిన పండిత సదస్సు ప్రొఫెసర్ వి. లక్ష్మీనారాయణరావు అధ్యక్షత వహించారు పాఠ్య ప్రణాళికలపై ప్రొఫెసర్ తూమాటి దోణప్ప సమర్పించినపత్రం ఆధారంగా చర్చసాగినది. శ్రీయుతులు డి దిరాజు కృష్ణమూర్తి, అందవల్లి లక్ష్మీరంజనం, నిడదవోలు వెంకటరావు బి రామరాజు, డాక్టర్ అప్పారావు తదితరులు చర్చలో పాల్గొన్నారు

ఎం. ఎ. స్థాయిలో సాధారణ భాషాసూత్రాలు, తత్సమ పద్ధతులు, ఆధునిక వివరణా పద్ధతులు, సంస్కృతి వ్యాకరణసూత్రాలు పాఠ్యాంశంలో చేర్చాలని సభ అభిప్రాయ పడినది.

ఈ సిఫార్సులను లోతుగా పరిశీలించి సమావేశం ముగిసేలోగా వివరంగా ఒక నివేదిక సమర్పించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించినది

మధ్యాహ్నం శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటికి చెందిన ప్రొఫెసర్ కె. మహదేవశాస్త్రి "తెలుగు గ్రంథాలయ, స్వతంత్ర సంస్థల పాత్ర" గురించి వ్రాసిన పత్రాన్ని డాక్టర్ ఎన్ వి ఆర్. కృష్ణమాచార్య చదివారు. డాక్టర్ అప్పారావు దీనికి సంబంధించి ఇదివరకు జరిగిన సమావేశంలో జరిగిన చర్చ వివరాలు చదివి వినిపించారు. ఆ సభలోపండితులు శ్రీ డాకర అప్పారావు స్వాగతం చెప్పారు శ్రీ రాయప్రోలు సుబ్బారావు ప్రార్థన చేశారు.

రైల్వే సమ్మె పరిష్కారానికై చర్చలు జరుపాలని సూచన

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం తీర్మానం

విజయవాడ, మే 16 (పిటిఐ)

సంప్రతింపుల మధ్యలో ప్రభుత్వం రైల్వేసిబ్బంది నాయకులను అరెస్టుచేసి నిరంకుశంగా వ్యవహరించి రైల్వే సిబ్బంది సమ్మెకు కారణభూతమైందని రాష్ట్ర స్వతంత్రపార్టీ పార్లమెంటరీయేతర కార్యవర్గం అభిప్రాయపడినది.

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం పార్లమెంటరీయేతర సంయుక్త సమావేశంలో ఆమోదించబడిన తీర్మానంలో సమ్మెను ఉపసంహరించేసే సంప్రతింపులకు దిగుమని ప్రభుత్వం అనడం హేతుబద్ధంగా లేదని, రైల్వేసిబ్బంది పోరాట సమన్వయ కమిటీ కార్యాచరణసంఘం ఇప్పుడుకూడా సంప్రతింపులద్వారా వివాదాన్ని పరిష్కరించుకొనడానికి సిద్ధంగానే ఉన్నదని పేర్కొన్నారు.

ధరల పెరుగుదల, జీవితావసరవస్తువులకొరత బ్లాక్‌మార్కెటింగుకు రైల్వే సిబ్బంది సమ్మె కారణమని పొటగా చెప్పకొనడానికి ప్రభుత్వం తహతహలాడుతున్నదని తన ఆర్థికవిధానం పన్నుల పద్ధతులలోకల లోపాలను కప్పిపుచ్చుకొనడానికి ఈ ఎత్తుగడను వేస్తున్నదని ఈ తీర్మానంలో ప్రభుత్వాన్ని విమర్శించారు

ప్రధాని ప్రతిష్ఠకోసం ప్రాకులాడకుండా వెంటనే సంప్రతింపులకు దిగాలని రైల్వే సిబ్బంది నాయకులను విడుదలచేయాలని ప్రధానిని రాష్ట్ర స్వతంత్రపార్టీకార్యవర్గం పార్లమెంటరీయేతరులను కోరినది ఈ సమావేశానికి రాష్ట్రశాఖ అధ్యక్షులు జి లక్ష్మన్న అధ్యక్షత వహించారు.

అవినీతి నేరానికి ఏడాదిజైలు శిక్ష

హైదరాబాద్ మే 16

నిజామాబాదులోని ఉద్యోగ సాధక కార్యాలయంలో పనిచేసిన ఉద్యోగి టి. ఎ. రహమతుల్లా అవినీతి నేరంపై హైదరాబాద్ స్పెషల్ జడ్జి ఒక సంవత్సరం జైలుశిక్షను విధించారు.

రవీంద్రనాథ్ అనే అతని వద్ద నుండి రూపాయలు లంచం తీసుకొని రసూల్ జిల్లా పంచాయత్ ఆఫీసులో ఉద్యోగానికై ఇంటర్వ్యూకు కాల్‌లెటర్ పంపారు తీసేసారు రాష్ట్ర అవినీతి నిరోధక బ్యూరో దర్యాప్తు చేసినది.

మరికొన్ని వాటర్‌గేట్ రికార్డులకై సమన్లు

అమెరికా పార్లమెంటరీ కమిటి నిర్ణయం

వాషింగ్టన్, మే 16 (యుపిఐ)

వాటర్‌గేట్ వ్యవహారంపై అధ్యక్షుడు నిక్సన్ సంభాషణలకు సంబంధించిన మరి 11 టేపరికార్డ్స్ 1972-73సంవత్సరంలో తొమ్మిది నెలలపాటు నిక్సన్ పెరీ రికార్డులు దాలు కలయవలసిందని నోటీసు జారీచేయడానికి అమెరికా పార్లమెంటు న్యాయ వ్యవహారాల కమిటి నిన్న అత్యధిక మెజారిటీతో నిర్ణయించింది.

రిపబ్లికన్ పార్టీకి చెందిన ఒక్కసభ్యుడు మాత్రం నిర్ణయాన్ని వ్యతిరేకించారు.

ఈ అభ్యర్థనను నిక్సన్ పాటించకపోతే వైట్‌హౌస్ కంటెంప్ట్ కోర్టుకు కేసు.

బంగ్లాదేశ్‌కు 41 కోట్ల రుణ సహాయం

న్యూఢిల్లీ, మే 16 (పిటిఐ)

భారతదేశం బంగాదేశ్‌కు మూడు రుణాలను ఇస్తున్నది వీని మొత్తం విలువ 41 కోటు. ఇందులో ఒకటి భారతదేశం నుండి బంగాదేశ్ దిగుమతి చేసుకొనే నిర్దిష్టసామగ్రి కోసం బంగాదేశ్‌లోని జనతాబ్యాంకుకు, బంగ్లాదేశ్ శిల్పాభివృద్ధికు, బంగ్లాదేశ్ శిల్ప రుణ సంస్థకు భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు 25 కోట్ల రుణాన్ని ఇస్తున్నది.

మిగతా రెండు రుణాలను భారత ప్రభుత్వం బంగాదేశ్ ప్రభుత్వానికి ఇస్తున్నది బంగాదేశ్‌లో అధునిక జౌళి మిలుం ఏర్పాటుకై భారతదేశంలో తయారయ్యే జౌళి యంత్రాలకొనుగోలుకు అరకోట్ల రుణం భారతదేశంలో తయారయ్యే కొన్ని సరుకుల దిగుమతికి పదికోట్ల రుణం.

ఈ మూడు రుణాలకు సంబంధించిన ఒప్పందాలపై నేడు సంతకాలు జరిగాయి.

క్రీడాభూమి

లంక్‌షైర్ జట్టుకు 6 వికెట్లకు 374

మాంచెస్టర్, మే 16 (రాయిటర్)

లంక్‌షైర్ భారతజట్టు మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో నేడు రెండవరోజు ఆటముగిసేసరికి లంక్‌షైర్ జట్టు ఆరువికెట్ల నష్టానికి 374 పరుగులు చేసినది. అంతకుముందు భారతజట్టు ఏడు వికెట్ల నష్టానికి 340 పరుగులుచేసి ఆట డిక్లేర్ చేసినది.

లంక్‌షైర్ జట్టులో డేవిడ్‌హాయిడ్ ఫ్రాంక్ హాప్కిన్, భారతజట్టునుండి విజేష్ పటేల్ సుందరేలు కొట్టడం నేటి ఆటలో విశేషాలు. విజేష్‌కు ఈపర్యటనలో ఇది రెండవ సెంచరీ అట్ట దిక్కేర్ చేసిన పరుగులకి 104 పరుగులతో ఆయన ఔట్ కాలేదు.

జనవాక్యం

నిలిచిపోతున్న బస్సులు

అయ్యా!

ఆర్. టి. సి. జనరల్ మానేజరుగా శ్రీ అజిత్‌సింగ్ పదవీబాధ్యతలు స్వీకరించిన తరువాత, బహుశా కార్పొరేషన్ చరిత్రలో మొదటిసారిగా 2 కోటి 80 లక్షల రూపాయల లాభం వచ్చింది ఇందుకు శ్రీ అజిత్‌సింగ్ అభినందనీయులు కేవలం పనూ కృషి పెంచడానికి కృషిచేయటమేకాకుండా పాలనాపరమైన వస్తులోని అవినీతిని, జాప్యాన్ని తొలగించడానికి కూడా ఆయన కృషిచేస్తున్నారు

ఐతే ఆర్. టి. సి సిబ్బంది ప్రయాణీకులు ఎడం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం మాత్రం మానలేదు లగేజి విషయంలో అమాయకులైన ప్రయాణీకులను బాధించడం జరుగుతున్నది అందుచేత ప్రతిబస్సులోనూ లగేజిరేట్లను తెలిపే బోర్డు ఉంచితే అందరికీ రేట్లు తెలిసిపోయి సౌకర్యంగా ఉండగలదు

ఇక - బస్సులు పెయిలవడం - టైర్ పంక్చర్ అయినాగాని, లేక అలాటి యాంత్రిక సమస్యలనడికి గాని ఎవరూ బాధ్యులు కాని, కేవలం డీసెల్ ఆయిల్ లేకనో లేక బ్రేక్ ఆయ

163మంది బాల నేరస్థుల నిర్బంధం

హైదరాబాద్, మే 16 (ఎ ఎన్.ఎస్.)

1973-74 సంవత్సరం మొదటి త్రైమాసికంలోపు 598 మంది బాలలను 42మంది బాలికలను బాలనేరాల నిరోధకశాఖ పోలీసులు నగరంలో పట్టుకున్నారు వీరిలో 80మంది కర్నాటక, 19 మంది మహారాష్ట్ర ముగ్గురు తమిళనాడు ఒక్కరు ఉత్తర ప్రదేశ్, ఒక్కరు బెంగాల్ రాష్ట్రానికి చెందినవారు 88 మంది రాష్ట్రంలోని వివిధజిల్లాలవారినగరానికివచ్చారు.

1974 ఏప్రిల్ నెలలో 168 మంది బాలబాలికలను పట్టుకున్నారు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్ ఎన్ ఎ. దొర తాయత్వారు యీ శాఖ ప్రజోపయోగకరమైన సేవచేస్తున్నది.

చంద్రశేఖర్‌కు కలసివచ్చిన అదృష్టం

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

పార్లమెంట్ సభ్యులు శ్రీ చంద్రశేఖరుకు అదృష్టం కలసివచ్చి పన్ను చెల్లించవసరంలేని నగదుబహుమతి లభించినది

ఎగ్జిబిషనవన్ను వసూలుచేయడానికి దారితీసిన సమాచారం అందచేసినందుకుగాను ఆదాయంపన్ను శాఖ అధికారులు యీ బహుమతి పంపించారు

గుజరాతిపత్రికసంస్థలో పనిచేసే తీరను పరిశీలించి, వారి కార్యకలాపాలను బహిరంగ పరిచేవారికి సహాయం చేయడానికి ఒక నిధిని ఏర్పాటు చేయడానికి యీ సొమ్మును వినియోగించనున్నట్టు శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

తమ యీ ఖాతాకింద మరికొంత సొమ్ము లభించగలదని దానికూడా నిధికి జమకట్టగలనని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు

కొంతకాలం క్రింటట నిధిరాసంస్థల పన్ను ఎగవేతను గూర్చి తాను పార్లమెంటులో చేసిన దుమారం వలితమే ఇన్ కమ్ టాక్స్ ప్రధానికి తాను దీనిపై విచారణ పత్రాన్ని సమర్పించడం, ఆ తరువాత శ్రీ కె. ఆర్. గణేశ్ లోక్‌సభలో 1972లో ఒక ప్రకటనచేసూ వారి ఆదాయం పన్ను లెక్కలను తిరగతోడగలమని చెప్పడాన్ని గూర్చి శ్రీచంద్రశేఖర్ గుర్తు చేశారు.

